# స్వర్ణాంధ్ర సాధనే.. లక్ష్యం..!

(మొదటి పేజీ తరువాయి ) :

హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓవైపు సంక్షేమం మరోవైపు పెట్టుబడులుఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## స్వరాంధ్ర, స్వర్ణఅంద్రా ప్రతిజ్ఞ

– మజ్జిగ కేంద్రము ఏర్పాటు



**కోవెలకుంట్ల, మే 17,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రోడ్డు భవనాల శాఖ మంత్రి అదేశాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలో ఈఓ ప్రకాశ్ నాయుడు సారథ్యంలో స్వచ్ఛఅంద్రా –స్వర్ణఅంద్రా కార్యక్రము నిర్వహించారు. అందులో బాగంగా స్వచ్ఛ అంద్రా, స్వర్ణఅంద్రా ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరము చలివేంద్రము ఏర్పాటు చేసి మజ్జిగను అందరికి అందించారు.

## పాలపండ్ల పోటీ మొదటి విజేత ముక్కమల్ల ముసాని చంద్రశేఖరరెడ్డి

**కోవెలకుంట్ల, మే 17,ప్రభాతవార్త**



పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పాలపండ్ల వృషభరాజుల పోటీలో మొదటి విజేత ముక్కమల్ల చంద్రశేఖరరెడ్డి వృషభరాజులు దక్కించుకున్నాయని నిర్వహకులు పొట్టిపాడు సుబ్బారెడ్డి, కాటిరెడ్డిమల్లికార్జునరెడ్డిలు చెప్పారు. బ్రహ్మోత్సవాలో బాగంగా శుక్రవారము న్యూక్యాటగిరి వృషభరాజుల పోటీలు నిర్వహించామని శనివారము పాలపండ్ల వృషభరాజుల పోటీలు ఏర్పాటు చేయగాఈ పోటీలను తెలుగుదేశం పార్టి అవుకు మండల అద్యక్షులు ఉగ్రసేనారెడ్డి లాంచనంగా ప్రారంబించారని చెప్పారు. ఈ పోటీల్లో మొత్తం 20ఎడ్ల జతలు పాల్గొన్నాయని చెప్పారు. అందులో మొదటి బహుమతి సంజామ మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ముసానిచంద్రశేఖరరెడ్డి వృషభరాజులు దక్కించుకుకోగా వాటికి రూ 60000 నగదను అందించామన్నారు,రెండవ బహుతి రూ 50000, మూడవ బహుమతి 40000నాల్గ బహుమతి 30000ను దొర్నిపాడు గ్రామానికి చెందిన బత్తులకృష్ణయ్యయాదవ్ వృషభరాజులు దిక్కించుకున్నాయని చెప్పారు 5వ బహుమతినిరూ 20000ను ఉయ్యాలవాడ మండలం నర్శిపల్లె వృషభరాజులు దక్కించుకున్నాయని చెప్పారు.ఇంకా 6,7.8 బహుమతులను కూడా అందించగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్డకు రూ 4000ను అంద జేశామని చెప్పారు.

## వెలగటూరులో నేడు గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

**హాజరు కానున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి బిసి**

**వెలగటూరు(కోవెలకుంట్ల) మే 17,ప్రభాతవార్త**



వెలగటరు గ్రామంలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ట అదివారము నిర్వహిస్తున్నట్లు గ్రామ తెలుగు దేశం నాయకుడు ధనుంజయ్‌యాదవ్ చెప్పారు. గ్రామ పాడిపంటలతో, పచ్చగా ఉండాలనే సంకల్పముతో కొంత మంది దాతల సహకారము చేయగా తాను మరింత సొంతంగా వ్యయము చేసి అమ్మవారి గుడి నిర్మాణము చేపట్టామని చెప్పారు. అందులో బాగంగా శనివారము నుండి గుడి వద్ద హోమం ఏర్పాట్లు చేశామని చెప్పారు. అదివారము అమ్మవారి విగ్రహాన్ని గుడిలోప్రతిష్టిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజనార్ధనరెడ్డి అయన సోదరులు బిసి రాజారెడ్డి, బిసి రామనాదరెడ్డిలు కూడా పాల్గొంటారని అయన చెప్పారు. కావున గంగమ విగ్రమ ప్రతిష్టకు అందరు హజరై విజయ వంతము చేయాల కోరారు.

## ఘనంగా వసంతోత్సవం ముగిసిన బ్రహ్మోత్సవాలు

**: అ ఇద్దరి సారథ్యలో విజయ వంతము**

**కోవెలకుంట్ల, మే 17,ప్రభాతవార్త**



పాండురంగ విఠలేశ్వరుని బ్రహ్మోత్సవాలు వసంతోత్సవముతో ఘనంగా ముగివాయి ముఖ్యంగా అ ఇద్దరు కాటిరెడ్డి,మల్లికార్జునరెడ్డి గువ్వల సుబ్బారెడ్డి సారథ్యంలో అన్ని కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 7వ తేది నుండి శ్రీపాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసముగా ఏర్పాటు చేశారు. మొదటి రోజు నుండి ముగింపు వరకు ఉత్సవాలు, వృషభరాజుల పోటీల వరకు కూడా కాటిరెడ్డిమల్లికార్జునరెడ్డి. పొట్టిపాడు గువ్వల సుబ్బారెడ్డిలు దగ్గరుండి అన్నింటికి నేతృత్వం వహిస్తు ఉత్సవాలను విజవంతము చేశారు.అలాగే ఉత్సవహ వంతులైన దర్మకర్త చిన్నవెంకటసుబ్బామరెడ్డి, (గుండయ్య) ఉప దర్మకర్త కరిమద్దెల లక్ష్మినాగేంద్రకుమారుల సహకారముతో ఉత్సవాలను విజయ వంతము చేశారు గతంలో ఎన్నడు లేని విదముగా వారు సారథ్యము వహించి సమర్దవంతముగా చేశారు ముఖ్యంగా రథోత్పవము అంటే ఇక్కడ జనాల్లో కొంత టెక్షన్ ఉండేది. గతముతో రెండు మూడు పర్యాయాలు రథోత్పవము రోజున అపస్మృతి జరిగింది. అయితే 15వ తేదిన రాష్ట్ర మంత్రి బిసి జనార్దనరెడ్డి పాల్గొంటుండగా అందరిలో టెక్షన్ ఉండేది.దీనికి తోడు అయన ఏకంగా రథోత్సవములో 2 గంటల పాటు పాల్గొనడము చాలా విశేషము.రథోత్పవములో అలాంటి సంఘటను తిరిగి పునరావృతము కాకుండా సిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి అను నిత్యము పర్యవేక్షణ చేయడముతో ఎక్కడ చిన్న పొరపాటు లేకుండా జరుగడముతో ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం మీద 10 రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు విజయవంతము ముగిశాయి.అలాగే ఈ ఉత్సవాలకు మంత్రి బిసి జనార్దనరెడ్డి ఏర్పాటు చేసిన కమిటి సభ్యులు, గౌరవ సభ్యులు అయిన బివిప్రసాదరెడ్డి, గడ్డంనాగేశ్వరరెడ్డిల సహకారము ఈ ఉత్సవాల్లో మరువ లేనిదని చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..

**– స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన అధికారులు**



**కౌతాళంరూరల్, మే17, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీఓ విజయశేఖర్‌రావు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రకాశం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కౌతాళంలో గ్రామంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని వారి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో ప్రజల దాహార్థిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభం

**మున్సిపల్ కమీషనర్, కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్**

**ఆత్మకూరు,మే17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా స్వచ్ఛ ఆం ధ్ర – స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమంను చేపట్టిన సందర్భంగా శనివారం పట్టణంలోని పురపాలక కమీషనర్ ఎల్.రమేష్‌బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగో పాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వెన్న శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గౌడ్ సెంటర్‌లో ప్రజలకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యావరణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించనుందని తెలిపారు. పరిసరానలు పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు అవగాహన కల్పించే విదంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందని గుర్తు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజల ఆనారోగ్యాలకు గురి కాకుండా ఉండవచ్చని తెలియజేశారు. మొక్కలు నాటి పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వివరించారు.మున్సిపల్ కౌన్సిలర్లు మిట్టకందాల మహెబూతుల్లా, యూనుస్, టిడిపి సీనియర్ నాయకులు రాంమూర్తి, రామనర్సయ్య, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన సభ్యత్వ సభ్యులకు ఐడి కార్డులు

**ఆళ్లగడ్డ, మే 17, ప్రభాతవార్తః** జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలంటీర్లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు శుక్రవారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సమన్వయ కర్త మైలేరు మల్లయ్య ఐడికార్డులు, కిట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన వారికి రూ.50 వేల భీమా, ప్రమాదంలో మరిణించినా రూ.5 లక్షల భీమాను డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కల్పించినందుకు ధన్యవాదలు తెలుపుతున్నామన్నారు. 2025 సంవత్సరంగాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అభిమానులు, జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యులుగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు అడ్వకేట్ చెన్నమ్మ, రాజంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవాంజనేయులు, భూమా మహేశ్వర్‌రెడ్డి, బ్రహ్మేద్రకుమార్, కోటీ రాజారాం, రమణాచారి, చైతన్య కేశవ, గురుకు సుబ్బయ్య, ఫరూక్ బాషా, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్ రామయ్య, మైలర్ శ్రీను, మహమ్మద్ రఫీ, దవనం నరసింహా, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర అందరి బాధ్యత



**అవుకు, మే 17, ప్రభాతవార్తః** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ప్రతినెలలో మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర దివస్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం బస్టాండ్ సమీపంలోని మజ్జిగ పంపిణి కార్యక్రమం చేశారు. అనంతరం ఈకార్యక్రమానికి విచ్చేసిన అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరి చేత ఎంపీడిఓ ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. చెత్త నుంచి సంపదను సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకనామి సాధ్యమవుతుందన్న ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈకార్యక్రమంలో అధికారులు ప్రజలందరు కలిసి ప్రతి ఒక్కరు మన ఇంటితో పాటు మన వీధులతో పాటు మనచుట్టు ఉన్న పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంలో గమనమైన స్వచ్ఛంధ స్వచ్ఛభారత్ కల సాకారం అయ్యేలా పంచాయితీ సెక్రెటరీ విజ్ఞప్తి చేశారు. ప్రజల సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛంధ్ర వంటి సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేయగలమని పంచాయితీ సెక్రెటరీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ ఈఓ హరిప్రసాద్, ఎంపీడిఓ వెంగన్న, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యం.. సుస్థిరాభివృద్ధిపై విద్యార్థులకు పోటీలు



**నంద్యాల టెక్కె, 17 మే, ప్రభాతవార్త:** ఈనెల 22న నిర్వహించే ప్రపంచ జీవ వైవిధ్యం దినోత్సవంను పురస్కరించుకుని జీవ వైవిధ్యం.. సుస్థిరాభివృద్ధిపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో నంద్యాల పురపాలక పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈపోటీలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు 22వ తేదిన ప్రపంచ జీవ వైవిధ్యం దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్స్, జ్ఞాపికలు అందజేస్తారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ సి.చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా డీఈఓ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో జీవ వైవిధ్య పరిరక్షణ అత్యంత ఆవశ్యకమని జీవ వైవిధ్య పంటల అభివృద్ధితో నేడు మనం వివిధ రకాల నాణ్యత గల పంటలను పండించడం జరుగుతుందన్నారు. జెనటిక్ జీవ వైవిధ్యం ద్వారా తెగుళ్లను తట్టుకుని నాణ్యత గల సుస్థిర పంటలను ప ండించడానికి సాధ్యమవుతుందన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడం ద్వారా జంతు, మొక్కలు మరియు సూక్ష్మ జీవులను అభివృద్ధి పరచడానికి జీవ వైవిధ్యం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అసదుల్లా, జిల్లా సైన్స్ అధికారి కె.సుందర్‌రావు, కోఆర్డినేటర్ కెవీ.సుబ్బారెడ్డి, నాగేంద్రకుమార్, ఎ.శేషఫణి, జీవీ.సుబ్బయ్య, ఎల్.చంద్రశేఖర్, డి.బాబూజీనాయక్‌లు పాల్గొని పోటీలు నిర్వహించారు.

## ఛలో విజయవాడను జయప్రదం చేయండి

**– జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప**

**నంద్యాల టెక్కె, 17 మే, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జూన్ 5న నిర్వహించే ఛలో విజయవాడను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నంద్యాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో గోడపత్రికలను ఉద్యోగ సంఘం నాయకులతో కలిసి నాగేంద్రప్ప ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ జూన్ 5వ తేదిన విజయవాడలో జరిగే 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్.సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, రాయితీలు, పీఆర్‌సీ గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీహరి, శ్రీనివాసులు, సునీల్‌కుమార్, జగదీశ్వరప్ప, విజయలక్ష్మి, డేవిడ్ సుందరం తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరిలో చలివేంద్రం ప్రారంభోత్సవం

**క్రిష్ణగిరి,మే17,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రంను శనివారం ఏర్పాటు చేశారు.వి.ఓ.ఆర్.డి లచ్చప్ప,గ్రామసర్పంచు వరలక్ష్మి,టి.డి.పి నాయకులు దామోదర్‌నాయుడు,చక్రపాణి తదితరులు కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.చల్లని నీరు.మజ్జిగ అందుబాటులో ఉంచుతామన్నారు.ప్రజలు తమ పనుల నిమిత్తం కార్యలయాలకు వచ్చువారు దీనిని ఉపయోగించుకోవాలన్నారు.ప్రజలు 12 గంటల నుంచి 4గంటల వరకు నీడలో ఉండేలా చూసుకోవాలన్నారు.పూర్తి ఎండలకు తిరిగితే వడదెబ్బకు గురై ప్రమాదం ఉందన్నారు.కనుక తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.అనంతరం సచివాలయ అదికారులు స్వచ్ఛబారత్ గురించి వివరించారు.ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలు,గ్రామ చుట్టు ప్రధాన రహదారులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు,ప్రజలు పాల్గొన్నారు.

## 22న శ్రీ వీరాంజనేయస్వామి రథోత్సవం

**దేవనకొండ, మే17, ప్రభాతవార్త;** ఈనెల 22వ తేదీన దేవనకొండలోని టర్నింగ్ వద్ద కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు శనివారం తెలిపారు. ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు చేపడతామన్నరు. మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటలకు స్వామివారి రథాన్ని భక్తుల జైజై ధ్వనుల చేత లాగడం జరుగుతుందన్నారు. రాత్రి భజన కార్యక్రమం ఉంటుందన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..

**– కొత్రపోలూరు గ్రామంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన అధికారులు**

**గడివేముల, మే17, ప్రభాతవార్త;**



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని నియోజకవర్గ అభివృద్ధి అధికారి మరియు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కొత్రపోలూరు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నియోజకవర్గ అభివృద్ధి అధికారి మరియు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో ప్రజల దాహార్థిని తీర్చేందుకు చలివేంద్రం, పశువులకు నీటితొట్టెలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జవహర్‌బాబు, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్త తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

**– డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి**



**హాలహర్వి, మే17, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నిట్రవట్టి గ్రామంలో గత యేడాది భూరీ సర్వే జరిగిందని తెలిపారు. రీ సర్వేలో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసేందుకు ఈనెల 21, 22 తేదీల్లో నిట్రవట్టి గ్రామంలో సచివాలయంలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రీ సర్వే సమయంలో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవడానికి భూ ఆధారాలతో సహా అర్జీలు ఇవ్వాలని సూచించారు. అర్జీలు పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెలుగోడులో స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్

**వెలుగోడు, మే 17, ప్రభాతవార్తః** స్వచ్ఛంధ్ర స్వచ్ఛదివస్ కార్య క్రమంలో భాగంగా వెలుగోడు స్పెషల్ అఫీసర్ నాగమునేశ్వరీ ఆద్వర్యంలో గ్రామంలో ర్యాలీ మరియు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నాయి కాబట్టి ప్రజలందరు వడదెబ్బతగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నీరు ఎక్కువగా తాగాలని ద్రావణం తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద గ్రామ పంచాయితీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ఓఆర్ఎస్‌ప్యాకెట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, డిటి నరసింహారెడ్డి, ఏపీవో ఎన్ఆర్ఈజిఎస్ పంచాయితీ కార్యదర్శి సుంకన్న, సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు. పశువులకు నీరు అందించడం కోసం వెలుగోడు గ్రామంలో చేపట్టిన నీటి తొట్టినిర్మాణాన్ని స్పెషల్ అఫీసర్ పరిశీలించి ప్రతిరోజు నీటితో తొట్టెలు నింపాలని అదేశించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**– హాలహర్విలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ర్యాలీ**



**హాలహర్వి, మే17, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరి శుభ్రత వల్ల పారిశుద్ధ్యం లోపించి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తడిచెత్త, పొడి చెత్తను సేకరించి వర్మీ కాంపోస్టు ఎరువులు తయారు చేయడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్‌కుమార్, మంజునాథ్, ఈరన్న, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల సుభ్రతతోనే స్వచ్ఛంద్ర సాధ్యం

**పాములపాడు (రూరల్), మే 17, ప్రభాతవార్తః**

ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛంద్ర సాధ్యమని మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు అన్నారు. శనివారం స్వర్ణఆంధ్ర, స్వచ్ఛంద్రా కార్యక్రమంలో బాగంగా పాములపాడులో ర్యాలీ నిర్వహించి ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వరాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమానికి ప్రతిఒక్కరు కంకణ బద్దులై రాష్ట్రాన్ని స్వచ్ఛ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలన్నారు. వేసవికాలం కావడంతో ప్రతి ఒక్కరు చల్లటి నీటిని త్రాగాలని ఎండలకు తిరగకుండా ఉదయ కాలంలోనే తమ పనులు ముగించుకొని నీడలో ఉండాలని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏవో గాయత్రి, ఏపీఎం ఉమా మహేశ్వరీ, ఏపీఓ అలివేలు మంగమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెంటింగ్ శాఖ కమిషనర్‌ను కలిసిన అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్



**కల్లూరు, మే 17, ప్రభాతవార్తః** కర్నూలు వ్యవసాయమార్కెట్ కమిటీలో పనిచేసే అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యార్డు అసిస్టెంట్ సమస్యల పరిష్కార విషయమై రాష్ట్ర మార్కెంటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీతకు జెడి రామాంజనేయులు మార్కెంటింగ్ సెక్రటరీ ఆర్ జయలక్ష్మి సమక్షంలో అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు మినిమం టైంస్కేల్ వర్తింప చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబంలోఒకరికి ఉద్యోగం కల్పించాలని కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని రాష్ట్ర మార్కెంట్ కమిటీల అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి కిరణ్ తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించారని తగిన న్యాయం చేస్తానని హామి ఇచ్చారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పి నాగరాజు, జిల్లా నాయకులు డిమధుసూధన్‌రెడ్డి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వమాత దేవాలయంలో విగ్రహాలు ధ్వంసం

**కొత్తపల్లె, మే 17, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండలంలోని నందికుంట గ్రామశివారులో విశ్వమాత దేవాలయంలో ఏవరు లేని సమయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దాడిచేసి విగ్రహాలను ధ్వంసం చేశారు. ఆలయప్రాంగణంలోని వినాయక విగ్రహం కిరీటం నవగ్రహాలను పగలగొట్టారు. ఉదయాన్నే స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా ప్రారంభమైన గంగజాతర ఉత్సవాలు

**ఉయ్యాలవాడ, మే 17, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో వెలసిన ఊరిదేవత అయిన గంగమ్మకు శనివారం గ్రామంలో ఉండే చిన్న పెద్ద అనే తేడా లేకుండా జోరుగా కురుస్తున్న వర్షంలో గంగమ్మజాతర ఘనంగా నిర్వహించడంజరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఆర్ పాంపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లిని గుడిని నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి అయినందువల్ల శనివారం ఈజాతరను నిర్వహించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఉన్న బోలే అవులను మేళ తాళాల మధ్య భాజభజంత్రీలతో వీధి వీధుల గుండా ఆనందంతో తిప్పడం జరిగింది. ఉదయం నుంచి చిన్న పిల్లల చేత దొంగల వేషాలు, గంగమ్మ కథలను ప్రజలకు వివరించడం జరిగింది. ఆనందంతో ఆడ మగ తేడా లేకుండా వీధుల్లోరంగులు చల్లుకుంటూ ప్రశాంత వాతావరణంలో గ్రామస్థులంతా కలిసి గంగజాతర ఉత్సవాలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు నరసింహుడు, బ్రహ్మం, ప్రసాద్, తేజ, బంకు రమణ, టీచర్ నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఆత్మకూరులో జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేయండి

**: శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆద్వర్యంలో కార్యక్రమం**

**ఆత్మకూరు,మే17,ప్రభాతవార్త:** రేపు శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు పురపాలక సంఘంలో జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేసే విదంగా ప్రజలు పెద్దఎత్తున్న తరలి రావాలని శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు. ముష్కర పాకిస్తాన్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందుర్ విజయవంతం అయిన నేపథ్యంలో యుద్దంలో పాలుపంచుకున్న త్రివిద దళాలలకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసేందుకు నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తిరంగర్యాలీ కోసం సైనిక కుటుంబ సభ్యులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, అధికారులు, వివిద కులమత సంఘాల ప్రతినిధులు ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని యుద్దంలో పాలుపంచుకోని ప్రాణాలు అర్పించిన సైనికులకు ఘన నివాళ్లులు అర్పించే విదంగా కార్యక్రమాని చేపడుతున్న సందర్బంగా తిరంగా యాత్రకు బారీ ఎత్తున్న తరలి రావాలని దేశం కోసం మనమై సాగే యాత్రను విజయవంతం చేసే విదంగా ముందుకు రావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

**మంత్రాలయం,మే 17,ప్రభాతవార్త:**



ననియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ప్రభుత్వ అధికారులు శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. తహశిల్దార్ సల్కాపుర ం రవి,ఎంపిడిఓ నూర్జహాన్ చేతులమీదుగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభం చేశారు.ప్రభుత్వ నిర్వహిస్తున్న స్వఛ్చాంద్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రజలకు తాగునీటితో పాటు చల్లని మజ్జిగ అందజేశారు.ప్రజలను ఎండవేడిమి ఉండి రక్షించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భీమయ్య,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడు,ఇంఛార్జ్ ఈఓ ఇస్రత్‌భాష,విఆర్ఓ భీమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ప్రజల ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ...

- కొలిచే వారికి కొంగు బంగారం లక్ష్మమ్మవ్వ వారు...
- 19న శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ వారి 93వ వెండి రథోత్సవం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు



**ఆదోనిలీగల్, మే17, ప్రభాతవార్త;** ఆదోని ప్రజల ఇలవేల్పు, కొలిచే వారికి కొంగు బంగారంగా వరాలిచ్చే అమ్మవారు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ వారి 93వ వెండి రథోత్సవం ఈనెల 19వ తేదీన చేపడుతున్నట్లు ఆలయ ధర్మకర్త రాచోటి రామయ్య తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. వచ్చే భక్తులకు తాగునీరు, అన్నదానం తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదోని డీయస్పీ హేమలత ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**- శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ వారి చరిత్ర**

ఆలూరు మండలం మూసానహల్లి గ్రామంలో దళితులు మంగమ్మ, బండెప్ప దంపతులకు ఆడ బిడ్డ జన్మించింది. లక్ష్మిగా పేరు పెటుకున్నారు. అయితే ఆ బాలిక చిన్నప్పటి నుంచి విచిత్రంగా ప్రవరిస్తూ ఉండడం ఎవరితో మాట్లాడకుండా మౌనంగా ఉండడంతో గ్రామస్తులు తిక్కమ్మగా పిలిచేవారు. పెళ్ళిడుకు రావడంతో తల్లిదండ్రులు కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప గ్రామానికి చెందిన యువకుడు మారెప్పకు ఇచ్చి వివాహం చేశరు. ఒరోజు ఆమె తన భర్తకు శక్తిస్వరూపిణిగా కనిపించడంతో అతడు బభపడి ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశడు. సానికులు అక్కడికి చేరుకుని ఆమెకు తిక్క ఉందని ముద్ర వేశారు. క్నొన రోజుల తర్వాత సిరుగుప్ప నుంచి వాహనంలో ఆదోనికి చేరుకుంది. చెత్తకుండీ పక్కనే కూర్చొని చెత్తను తలపై చల్లుకుని వికారంగా ఉడేది. కానీ ఎవరినీ ఏమీ అనేది కాదు....

**- మహిమలు చూపి... మహాయోగిగా ప్రసిద్ధిచెందిన లక్ష్మమ్మవ్వ**

ఒకరోజు రాత్రి ఓ కానిస్టేబుల్ అటుగా వెళ్తున్నాడు. చెత్తకుండీ పక్కన ఉన్న మహిళ ఒక్కసారిగా తన శరీరాన్ని నాలుగు భాగాలుగా చీల్చుకుంది. ఇది చూసి భయపడిపోయిన కానిస్టేబల్‌స్టేషన్‌కు పరిగెత్తి సీఐకు తెలిపాడు. వారిద్దరూ అక్కడకు చేరుకోగా మహిళ యదావిధిగా ఓ మూలన పడుకుని కనిపించిది. ఇలా తరచూ ఆమె రకరకాల మహిమలు చూపుతుండడంతో మహాయోగగా భావించి సమస్యలు చెప్పుకుని సాంత్వన పొందడం ప్రారంభించారు. ఆమె దుకాణల వద్దకు వచ్చిపోతే వ్యాపారం బాగా సాగుతుందనే నమ్మేవారు. సంతానం లేనివారికి అమ్మవారిని కలిసి వేడుకుంటే సంతానం కలిగేదని బభ్తుల నమ్మకం. రోజురోజుకు మహిమలు చూపడం ఎక్కువ కావడంతో తిక్క లక్ష్మమ్మను మహాయోగి తిక్కలక్ష్మమ్మగా భక్తులు పిలవడం ప్రారంభించారు.



రాచోటి రామయ్య వంశీయులతోపాటు చాకలి నరసప్ప అమ్మవారిని ఆశ్రయించి దగ్గరుండి సేవలు చేసేవారు. అమ్మవారు జీవించిన కాలంలోనే ఓ పెద్ద కుర్చీలో ఉంచి పల్లకిసేవగా ఊరేగించారు. 1933లో అవ్వ వారు జీవ సమాధి కావడంతో అక్కడ రాచోటి రామయ్య వంశీకులు అక్కడ గుడి కట్టించారని, అవ్వ గుడి కింద జీవ సమాధి వద్ద ధ్యానం చేసినవారికి మంచి జరగేదని భక్తుల నమ్మకం.

## ఎన్‌టిఆర్ షాదీఖానాను సందర్శించిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాలలోని ఆత్మకూరు బస్టాండు దగ్గర ఉన్న ఎన్‌టిఆర్‌షాదీఖానాను అభివృద్ధి చేయాలని ఎన్‌టిఆర్ షాదీఖానా చైర్మన్ అక్బర్‌బాష రాష్ట్రన్యాయమైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌ను కోరగా ఆయన శనివారం షాదీఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ షాదీఖానాను తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభించామన్నారు. అప్పటి ఎన్‌టిఆర్‌కు గుర్తుగా ఆయన పేరును షాదీఖానాకు పెట్టామన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో పబ్లిసిటి పుల్ పనులు నిల్ అనే విధంగా చేసి అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే అభివృద్ధిపనులపై దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఎన్‌టిఆర్ షాదీఖానాను అభివృద్ధి చేయాలన్నా ఉద్దేశంతో షాదీఖానాను సందర్శించామనా న్నరు. ఇందుకు సంబంధించి మున్సిపల్ కమీషనర్, సిబ్బందికి సూచనలు అందజేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, ఎన్‌టిఆర్ షాదీఖానా చైర్మన్ అక్బర్‌బాష, టిడిపి 6వవార్డు ఇంచార్జి పల్లెవెంకటసుబ్బయ్య, గోవిందనాయుడు పబ్బతివేణు, టిడిపి4వ వార్డు ఇంచార్జి మజీద్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకటదాసు, మున్సిపల ఎఇ గుర్రప్ప, బలాకాడమి రవి, ఎఇలు, డిఇలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రవరంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో బీట్‌ద హీట్ కార్యక్రమాలు



**రుద్రవరం, మే 17, ప్రభాతవార్త**

మూడవ శనివారాన్ని పురస్కరించుకుని మండలకే ంద్రమైన రుద్రవరంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో బీట్ ద హీట్ అనే అంశంపై కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యు.నాగరాజు, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, తహశీల్దారు మల్లికార్జున, మండలప్రజాపరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ ఎపిఓ, సిబ్బంది, గ్రామసచివాలయసిబ్బంది, 1,2, 3 వార్డుల సిబ్బంది, వెలుగుసిబ్బంది, పొదుపుమహిళ సంఘాలసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉష్ణోగ్రతల పెరుగుదల నేపథ్యంలో ప్రజలకు చలివేంద్రాల ఏర్పాటు , నీటి ప్రాముఖ్యతపై అవగాహన, వృక్షార్పణ, శుభ్రతపై దృష్టి సారిస్తూ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు శుభ్రతపై అవగాహన కల్పించేందుకు రుద్రవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉచిత మజ్జిగ సరఫరా కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు సరఫరా చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం నందు మొక్కలు నాటేకార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

## నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




**రుద్రవరం, మే 17, ప్రభాతవార్త**

రుద్రవరం మండలంలోని నరసాపురం ఆరోగ్యకేంద్రంలో ప్రాథమిక వైద్యాధికారి డా.బాబు ఆధ్వర్యంలో మూడవశనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, ప్రపంచరక్తపోటు దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి రుద్రవరం మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, నరసాపురం గ్రామసర్పంచ్ జి.శాంత కుమారి, పంచాయతీరాజ్ ఎఇ కమాల్‌సాహెబ్, పిహెచ్‌సి ఆరోగ్యసిబ్బంది, నరసాపురం సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డా.బాబు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యతను, వడదెబ్బలక్షణాలు, నివారణ, జాగ్రత్తలు, ప్రపంచరక్తపోటు దినోత్సవ ప్రాముఖ్యత, రక్తపోటు లక్షణాలు, నివారణజాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించడంతో పాటు మొక్కలు నాటారు.

## వక్ఫ్‌సవరణ బిల్లును వెనక్కు తీసుకునేవరకు ఉద్యమం ఆగదు

**- స్టేట్‌కో కన్వీనర్ సయ్యద్‌జాకీర్ అహ్మద్‌రశాది**

**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌సవరణ బిల్లును వెనక్కు తీసుకునే వరకు ఇండియన్ ముస్లింలా బోర్డు ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమం ఆగదనవి స్టేట్‌కో కన్వీనర్ సయ్యద్‌జాకీర్ అహ్మద్‌రశాది అన్నారు. నంద్యాల సాయిబాబానగర్‌లోని కుబ్రా మసీదు నందు నంద్యాల మజిలీసుల్ ఉలామావల్ ఆయమ్మ నంద్యాల జిల్లాలోని ఇమాముల సంఘం ముఖ్యసమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముస్లిం పర్సనల్ బోర్డు స్టేట్‌కో కన్వీనర్ సయ్యద్‌జాకీర్ అహ్మద్, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు ఆంజాద్‌బదాష, సిద్దికిమౌలానామహబుబ్‌బాష, మౌలానాఅబ్దుల్ అదీ, మౌలానా అబ్దుల్ మజీద్, అమీర్‌జమాతేరఫీ, మహ్మద్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందు ముస్లిం సమస్యలపై ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో పోరాటాలను నిర్వహిస్తామన్నారు. వక్ఫ్‌సవరణ బిల్లును కేంద్రప్రభుత్వం వెనక్కు తీసుకునేవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యమంలో భాగంగా ఈనెల 25న నిర్వహించే హ్యూమన్‌చైన్ నిరసనను ముస్లింలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు శాంతియుతంగా నిరసన నిర్వహించాలని సూచించారు. ఇమాముల సంఘం, మసీదుల కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కేంద్రప్రభుత్వం బిల్లు వెనక్కి తీసుకునేంత వరకు ఉద్యమం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని మసీదుల ఇమాములు, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించిన అటవీశాఖ

**రుద్రవరం, మే 17, ప్రభాతవార్త:** మూడవ శనివారాన్ని పురస్కరించుకుని టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్‌మీణా ఆదేశాలమేరకు రుద్రవరం అటవీరేంజ్ ఆఫీసర్ బి.శ్రీపతినాయుడు ఆధ్వర్యంలో అటవీసిబ్బందితో కలిసి గండ్లేరు రిజర్వాయరు సమీపంలోని సాయిబాబా, నరసింహస్వామి దేవాలయం నుంచి ఎగువ అహోబిలం వరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రుద్రవరం రేంజ్ ఆఫీసర్‌మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. జీవవైవిధ్యంను పెంపొందించాలని దేవాలయానికి వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. కోతులకు పండ్లను ఆహారపదార్థాలను వేయవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమలో అహోబిలం సెక్షన్ డిప్యూటీరేంజ్‌అధికారి ముర్తుజావలి, రేంజ్‌సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసులురెడ్డి, ముక్తార్‌బాష, ఆర్ఇ.రాణెమ్మ, టిఇ.రామక్రిష్ణ, ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్లు బి.నగేష్, ఉశేనయ్య, మదనగోపాల్, సుభాష్, నరసింహారెడ్డి, సురేంద్రగౌడ్, ప్రొటెక్షన్ వాచర్లు, స్వచ్ఛసేవకులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం




**నందికొట్కూరు,మే 17,ప్రభాతవార్త:** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రలో ఘోరంగా విఫలమైందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి విమర్శిచారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కారించడంలో విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలలో ఒకటి రెడు మినమా పెన్సన్లు, డిఎస్సీ విడుదల తప్ప సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు కాలేదన్నారు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధిని మరిచి అమరావతి, పోలవరం జపం చేస్తూ ఈ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తున్నదన్నారు. ఇటీవలే ప్రధాన మంత్రి మోడీ పిలచి అమరావతి శంకుఉస్థాపన చేయించారని, గతంలో శంకుస్థాపన చేయించినపుడు పిడికెడు మట్టి వేశారని ఆయన విమర్శించారు. ఈసారి కూడా మాటలతో మభ్యపెట్టి పోయారని రాష్టానికి ఒరిగింది ఏమీలేదని ఆయన తెలిపారు. ఈ నెల 20న దేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుతాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనలు గ్రామ గ్రామన తెలిపాలన్నారు. తంగడంచ ఎన్ఎస్ఎస్ ఫారంలో భూములను సాగు చేసి సీడ్ ఉత్పత్తి చేసి దేశం మొత్తానికి రైతులకు నాణ్యమైన విత్తనాలను అంధించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎ.నాగేశ్వరరావు, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ, ఉస్మాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## ఒంటెద్దు బండ పోటీలు ప్రారంభం

**చాగలమర్రి, మే 17, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన చాగలమర్రి సమీపంలో హజరత్ కట్టమీద దస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవం సందర్బంగా నిర్వహించిన ఒంటెద్దు బండలాగుడు పోటీలను తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, కొలిమిషరీఫ్, మౌలాలి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మౌలాలి మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన వృషభములకు మొదటిబహుమతి 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టినాగరాజు రూ.15వేలు, రెండవబహుమతి రూ.12వేలు అలాంసాగారి మహమ్మద్, మూడవబహుమతి రూ.10వేలు పీరమ్మగారిహుసేన్‌వలి, నాలుగవ బహుమతి రూ. 8వేలు జగ్గిగారిమహబుబ్‌బాష, ఐదవబహుమతి రూ. 6వేలు పీరమ్మగారిజల్సాగౌస్, ఆరవబహుమతి రూ.5వేలు చమురువ్యాపారం షేక్‌సలీంబాష, ఏడవబహుమతి రూ. 4వేలు టైలర్‌ఖాదర్, 8వబహుమతి రూ.3వేలు అలారంసారి మహమ్మద్, 9.10, 11 బహుమతులు రూ.2వేలు, 1500, 1000రూపాయలు అందిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుఅనీఫ్, జల్సాగౌస్, గఫార్, జెట్టిసాయి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతోనే పరిశుభ్రత

**చాగలమర్రి, మే 17, ప్రభాతవార్త**



స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో గ్రామాల పరిశుభ్రత సాధ్యమవుతుందని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులసమ్మ తెలిపారు. శనివారం పాత గ్రామపంచాయతీ కార్యాలయంం వద్ద రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రతినెల మూడవశనివారం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మేనెలలో బీట్ దహార్ట్ అనే అంశం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మేజర్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ తులసమ్మ, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ తెహరాహుసేన్ ఆధ్వర్యలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట చాగలమర్రి 2వ సచివాలయ ఆవరణంలో ఎండవేడికి తట్టుకోవడం ఎలాగా అనే అంశంపై గ్రామప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పాతగ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణం ముందు చలివేంద్రాని న్న ప్రారంభించారు. అనంతరం ఎండ యొక్క తీవ్రతను తగ్గించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమవుతుందని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో నీటిట్యాంకు వద్ద అధికారులందరు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు, అధికారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవికుమార్, పంచాయతీరాజ్ ఎఇ కొండారెడ్డి, ఎంఇఓ అనురాధ, వ్యవసాయాధికారి రంగనేతాజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, మండల కో ఆర్డినేటర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాజ్‌కుమార్, సచివాలయసిబ్బంది, ఐకెపి ఎపిఎం నాగమ్మ, పొదుపులక్ష్మీ మహిళలు, పంచాయతీ పారిశుద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే నియోజకవర్గం మహానాడు జయప్రదం చేయండి



**ఆలూరు,మే 17,ప్రభాతవార్త:** ఈ నెల20న ఆలూరు నియోజక వర్గంలో జరిగే మహానాడును జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కార్యకర్తల మరియు ఆయా మండలాల కన్వీనర్ల సలహాలు సంప్రదింపుల మేరకు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అందరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈఈ కార్యక్రమలో యువ నాయకుడు గిరిమల్లేష్‌గౌడ్, కన్వీనర్లు డాక్టర్.తిప్పయ్య, అశోక్‌కుమార్ యాదవ్, క్లస్టర్ కన్వీనర్లు, బూతు కన్వీనర్లు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు, ఐటిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు అండగా నిలుద్దాం.



**ఆదోని మే 17 ప్రభాతవార్త :** భారత సైనికులు అండగా నిలుద్దాం తెలుగుదేశం పార్టీ నాయకుడు భూపాల్ చౌదరి ఆదివారం జరగబోయే తిరంగా ర్యాలీలో ఆదోని నియోజకవర్గం లోని ప్రజలందరూ కులమత బేధాలు పార్టీలు ల కు అతీతంగా తిరంగా యాత్రలో పాల్గొని కనివిని ఎరగని రీతిలో తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలని ఆ విధంగా భారత సైన్యానికి మద్దతు తెలిపే విధంగా ఆల్ పొలిటికల్ పార్టీ నాయకులతో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ఆదోని నియోజకవర్గం అన్ని పార్టీల ముఖ్య నాయకులు ఈ సమావేశమందు పాల్గొని రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో ఆదోని మున్సిపల్ గ్రౌండ్స్ నుంచి శ్రీనివాస్ భవన్ మీదుగా అలాగే ఏరియా హాస్పిటల్ మరియు బీమా సర్కిల్ వరకు నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొనాలని కోరడమైనది.. ఇందులో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రేణు వర్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు కౌన్సిలర్ ఫయాజ్ అలాగే బిజెపి నాయకులు నాగరాజు గౌడ్ అలాగే సిపిఐ పార్టీ పార్టీ సుదర్శన్ మరియు కల్లుబావి రాజు అలాగే ఈ ఎంఐఎం పార్టీ నాయకులు నాసిర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ నాయకులు వాల్మీకి వెంకటేష్. మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, జనసేన పులి రాజు తాహెర్ వలి ఈ సమావేశము నందు పాల్గొనడం జరిగింది

## ఓటర్లజాబితాను రూపొందించేందుకు రాజకీయపార్టీలు సహకరించాలి

**-డిఆర్ఓ రామునాయక్**



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి :** ఓటర్లజాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు సహాయసహకారాలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ కోరారు. డిఆర్ఓ చాంబర్‌లో ఓటర్ల జాబితా తయారీపై గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన శనివారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర భ్ంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయప్రతినిధులకు అందజేశామనా న్నరు. జాబితాలోని చనిపోయిన ఓటర్లు, చేర్పులు, మార్పులు, బూతుస్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఇఆర్ఓ, ఎఆర్ఓ లకు తెలియజేయాలని సూచించారు. రాజకీయపార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80సంవత్సరాలు పైబడిన వారికి హోం ఓటింగ్ అవకాశం ఎలా కల్పిస్తారో గర్భిణీలకు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్‌బూతుల్లో కుటుంబసభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ సమావేశంలో బిఎస్‌పి కొట్టంశ్రీనివాసులు, సిపిఎం పి.నరసింహులు, బిజెపి కె.చంద్రశేఖర్, టిడిపి కె.శివరాంరెడ్డి, వైకాపా తరపున సాయిరాంరెడ్డిలు పాల్గొన్నారు.

## వెంగళ్ళాపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ కు నోటీసు

**ప్యాపిలి మే17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంగళ్ళాపల్లె గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కు నోటీసులు ఇచ్చినట్లు ఏపీఓ శ్రీవిద్య తెలిపారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఐదు ఇంకుడు గుంతలు, ఒక ఫీడర్ చానల్ పనులను పరిశీలించినట్లు వివరించారు. ఇంకుడు గుంతల పనుల వద్ద పది మంది మేటిలు, 175 మంది కూలీలు పని చేస్తున్నారని, ఫీడర్ చానల్ పనుల వద్ద ముగ్గురు మేటిలు, 36మంది కూలీలు పనులు చేస్తున్నారని వివరించారు. క్షేత్రస్థాయిలో హాజరును పరిశీలించినట్లు తెలిపారు. సోమవారం 400 మంది హాజరు కాగా, మంగళ, బుధవారం 275 మంది హాజరు నమోదు చేశారని వివరించారు. పనికి రాని వారి పేర్లను నమోదు చేస్తున్నట్లు గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్ ను సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేశామని, వివరణ తరువాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. తనిఖీలలో టిఏలు శ్వేత, కొండారెడ్డిలు పాల్గొన్నారని తెలిపారు.

## వేంపెంటలో దేవుని మాన్యం భూముల వేలం మళ్లీ వాయిదా



**పాములపాడు (రూరల్) మే 17, ప్రభాతవార్తః** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో దేవుని మాన్యం భూముల వేలం పాటను ఈవో వెంకటరమణ మళ్లీ వాయిదా వేశారు. వేంపెంట గ్రామంలో శ్రీఈశ్వరస్వామి దేవస్థాన భూమి 21.33 ఎకరాలు, సి ఎల్లమ్మ దేవతా దేవస్థాన భూమి 49.27 ఎకరాల భూమిని శ్రీకేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవస్థాన భూమి 43.22 మొత్తం మొత్తం 113.82 ఎకరాలు దేవుని మాన్యం భూమిని గత నెల 17న వేలం పాట నిర్వహించారు. గ్రామంలో నిరా ్మణంలో ఉన్న రామాలయానికి వేలం పాటలో వచ్చిన కొంత డబ్బును చెల్లించాలని గ్రామానికి చెందిన కొంతమంది అడగ్గా అందుకు ఈవో వెంకటరమణ వేలం పాటలో వచ్చిన డబ్బును రామాలయానికి ఇవా ్వలంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో ఇవ్వాలని ఆ డబ్బులు ఇచ్చేందుకు నాకు ఎలాంటి రైట్స్ లేవన్నారు. వేలం పాట జగనివ్వమని చెప్పడంతో ఏప్రిల్‌లో వాయిదపడ్డ వేలం పాటలు మళ్లీ ఈనెల 17న వేలం పాటలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు రామాలయానికి డబ్బులిస్తే గానీ వేలం పాట జరనివ ్వమని చెప్పడంతో మళ్లీ వేలం పాటలను ఈవో వాయిదా వేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**పత్తికొండ,మే 17,ప్రభాతవార్త:** జూలై 5వ తేదీన జరిగే జాతీ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి టి.జ్యోష్ణదేవి తెలిపారు.శనివారం స్తానిక జూనియర్ సివిల్ కోర్టు యందు న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్తానిక జూనిర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు తమ పరిధిలో రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులను గుర్తించి కక్షిదారులతో చర్చించి వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుబాబు, ప్యానెల్ అడ్వకెట్స్ సూరజ్‌నబీ, లక్ష్మణస్వామినాయుడు, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, సత్యనారాయణ, రంగస్వామి, కృష్ణయ్య, మహేష్, ప్రసాద్‌బాబు, జటంగి రాజు,నారాయణస్వామి, నరసింహ్మాచారి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Dhaincha and Sunhemp Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 19.05.2025, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 26.05.2025 till 14.00 hrs. and the date of opening technical bid is 26.05.2025 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2025-26/
DATED: 17.05.2025

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# తిరోగమనం వైపు పయనిస్తున్న కూటమిప్రభుత్వం

**- మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్సి ఇసాక్‌బాష**



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమిప్రభుత్వం ఏడాది పూర్తికావచ్చినా ఒరిగిందేమి లేదని మాజీఎంఎల్ఏ శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్సి ఇసాక్‌బాషలు విమర్శించారు. నంద్యాలలోని వైకాపా కార్యాలయంలో శనివారం శిల్పారవిచంద్ర కిషోర్‌రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమం త్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌లు అభివృద్ధిచేయడం మరవడంతో రాష్ట్రం తిరోగమనం వైపు వెళ్తుందన్నారు. కూటమిపాలనలో దౌర్జన్యాలు, అరాచకాలను, రెడ్‌బుక్ రాజకీయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. ఏడాదిలో రాష్ట్రంలో అభివృద్ధి కానరాలేదన్నారు. సూపర్‌సిక్స్ హామీల ఊసేలేదన్నారు. హామీలను అమలుచేయమంటే జైలుపాలు చేయడం ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అనుభవం ఏమైందని అడిగారు. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రూప్1 అధికారులకు మినహాయింపులేదన్నారు. గత ప్రభుత్వానికి మద్దతుగా పనిచేసిన వారిని జైలులో పెట్టడమే పనిగా పెట్టుకున్నార న్నారు. వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తూ బెయిల్ వచ్చిన వెంటనే మరో చోట అరెస్టుకు ప్పాలడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సోషల్‌మీడియా వారిని అక్రమంగా అరెస్టు చేయడం సబబుకాదన్నారు. లిక్కర్ స్కాంలో అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమన్నారు. కూటమిప్రభుత్వం లో మద్యం వ్యాపారంలో అనేకరకాలైన అక్రమాలకు పాల్పడుతూ వైకాపా ప్రభుత్వంలో లిక్కర్ స్కాంలంటూ తప్పుడు ఆరోపణలు చేయడం, అరెస్టు చేయడం తగదన్నారు. ప్రజలకు ఏమిచెపా ్లల నుకున్నారో తెలియజేయాలని అడిగారు. నిజం గెలుస్తుందని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నాయకులు కృషిచేయాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్‌అమీర్, మాజీ బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైకాపా జిల్లా స్పోక్ పర్సన్ అనిల్ అమృతరాజ్, కౌన్సిలర్లు బషీద్, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## మనదేశ సైనికులకు సెల్యూట్ చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**కొలిమిగుండ్ల, మే 17,ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం భారత సైనికులకు సంఘీభావంగా సింధూర్ అపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా రోడ్లు భవనాల మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సచివాల యంలో నిర్వహించిన మెడికల్‌క్యాంపును పరిశీలించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ అవరణ బహిరంగ సభలో మాట్లాడుతూ మనదేశం కోసం ఎండ అనక, వాననక, గాలి అనక నిరంతరం మనదేశం కోసం పాకిస్తాన్ తుటాలకు ఎదురొడ్డి నిలబడి మనదేశ సత్తాను పాకిస్తాన్‌కు చూపించి తుటాలకు వీరమరణం పొందిన మురళీనాయక్‌కు మరియు మన దేశ సైనికులకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సెల్యూట్ చేశారు. సింధూర్ అపరేషన్ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మనమందరం అండగా నిలవాలని ఈసందర్భంగా ప్రజలకు తెలియజేశారు. స్థానిక నాయకులు స్టేట్ బ్యాంకు వద్ద, వర్షం వస్తే వర్షపునీరు కుంటగా మారుతుందని మంత్రి దృష్టికి తేగా స్పందించిన మంత్రి ఆర్టీసి బస్టాండ్ నుండి స్టేట్ బ్యాంకు వరకు నడుస్తు అక్కడ పరిశీలించి అధికారులకు అదేశాలు ఇచ్చారు. కర్నూలులో సిఎం చంద్రబాబు పర్యటన ఉన్నందున అక్కడికి పిలుపురావడం చేత ఇక్కడి కార్యక్రమాలు రద్దుచేసుకొని వెళ్తున్నట్లు బహిరంగ సభలో తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలి రామేశ్వర్‌రెడ్డి, బిఆర్ లక్ష్మిరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, పులిప్రకాష రెడ్డి, శివరామిరెడ్డి, మండల టిడిపి ప్రచారకార్యదర్శి శివరామి ఒడ్డి, బి వెంకటమల్లారెడ్డి, రాము, నాగేశ్వర్‌రెడ్డి అన్ని గ్రామాల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ప్రవేట్ వైద్యశాలలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

**: ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి**




**ఆత్మకూరు,మే17,ప్రభాతవార్త:**
ప్రభుత్వ, ప్రవేట్ వైద్యశాలలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి తెలిపారు. శనివారం ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన పిసిపిఎన్‌డిటి సమీక్ష సమావేశానికి జిల్లా వైద్యాధికారులు కాంతరావు నాయక్, ఆత్మకూరు వైద్యశాల సూపరిడెంట్ రాయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మితో పాటు కమిటి సభ్యులతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి 3నెలలకు ఒక్కసారి జరిగే ఈ కమిటి సమావేశంలో పలు అంశాలను చర్చించడం జరిగింది. ఆత్మకూరు ప్రాంతంలో లింగనిర్దారణ పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిస్తే ఆ స్కానింగ్ సెంటరులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలతో వైద్యులు నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు. ముఖ్యంగా లింగనిర్ధారన చట్టాలపై ప్రజలు అవగాహన కల్పించుకునే విదంగా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సీనియర్ న్యాయవాది మాణిక్యరావు, జూపాడుబంగ్లా మహిళ అధికారిణి, ఆర్‌డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి



**కౌతాళంరూరల్, మే17, ప్రభాతవార్త;** కర్నూలు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని శనివారం ఓర్వకల్ ఎయిర్‌పోర్టులో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్యలు కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

**: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి**

**: శనివారం ఆర్‌డిఓ నాగజ్యోతి ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్**



**ఆత్మకూరు,మే17, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే విదంగా ప్రజలు ముందుండాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి తెలిపారు. శనివారం ఆర్‌డిఓ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం చేపట్టారు. ముందుగా సిబ్బందితో కలసి కార్యాలయ ఆవరణంలో చెత్తను శుభ్రం చేసి అనంతరం మొక్కలు నాటారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఎంఆర్‌ఓ రత్నరాధిక ఆధ్వర్యంలో విఆర్‌ఓలతో ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటి స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌డిఓ, తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాగస్వామ్యం అయి ప్రభుత్వ కార్యాలయాలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణంతో పాటు అధిక వర్షాలు పడతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కార్యాలయ సిబ్బంది, ప్రముఖ వైద్యులు రాయుడు, కాంతరావు నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, మెరిబా స్వచ్ఛందసేవా సంస్థ నిర్వహకులు జూలిపికర్, రాజు, విఆర్‌ఓలు, డిప్యూటి తహల్దార మనోహార్, ఆర్ఐ ఆంజనేయులు, మండల సర్వేర్ రాజశేఖర్, విఆర్‌ఓలు నాగభూషణం, శాలు, బాస్కర్, మౌళాలి, పాల్గొన్నారు.




# చాబోలు కనిపించని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

**- మురుగునీరు పంచాయతీ బోరు వద్దకు చేరుతున్నా పట్టించుకోని అధికారులు**

**- ప్రజారోగ్యంపై శ్రద్ధ ఇదేనా ?**



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్రంలో ప్రతి మూడవవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర పేరుతో అట్టహాసంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమమన్ని పరిశీలిస్తే అమలు అంతంతమాత్రమేనని స్పష్టమవుతున్నది. కొన్నిచోట్ల మాత్రమే కొందరు ఈ కార్యక్రమాన్ని ఆశించినరీతిలో అమలు చేస్తూ కొందరు పెద్దగా పట్టించుకోవడం లేదు. తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహించి ఫోటోలకే పరిమితమవుతున్నారు. ఇందుకు ఉదాహరణ నంద్యాల మండలంలోని చాబోలు గ్రామం. ఈ గ్రామంలో ఈ మధ్య ఒక కళ్యాణమండపం ఏర్పాటుచేశారు. ఈ కళ్యాణమండపంలోని మురుగు నీరు బయటకు వెళ్లడానికి ఇతరులకు ఇబ్బందిలేకుండ ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవలసి ఉంది. అయితే ఇక్కడ అలాంటివి ఏమి లేకుండ గ్రామప్రజలు నీటిని వినియోగించే గ్రామపంచాయతీకి చెందిన బోరు ఉన్న ప్రాంతంలోనికి మురుగునీరు చేరడంతో బోరునీరు కలుషితమవుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పంచాయతీ అధికారులకు ఈసమస్యను ఎన్నిమార్లు చెప్పినా చెవిటివారి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. గ్రామంలో కాలువల పరిస్థితి దుర్భరంగా ఉంది. గ్రామపంచాయతీ వారు స్పందించి కళ్యాణమండపం నుంచి వచ్చే మురుగునీరు బోరువద్దకు ఎలా చేరుతుందో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవలసి ఉంది. గ్రామంలో పారిశుద్ధ్యలోపాన్ని నివారించకపోతే ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశముంది. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పలు కార్యక్రమాలను అమలుచేస్తున్న అధికారులు చాబోలులోని బోరువద్దకు చేరుతున్న మురుగునీరు,కాలువల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హత్య కేసులో ముద్దాయిల అరెస్టు..

**: తక్కువ సమయంలో కేసును చేదించిన సర్కిల్ ఇన్స్పెక్టర్**



**పాణ్యం మే 17ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గడివేముల మర్డర్ కేసును పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అతి తక్కువ సమయంలో కేసును లోతుగా విచారించి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందనిసర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో సిఐ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గడివేముల గ్రామానికి చెందిన గువ్వల రాజు ( 38) కనబడడం లేదని తమ్ముడు గువ్వల జనార్దన్ ఈనెల 9వ తేదీన గడివేముల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈనెల 10న గడివేముల వీఆర్వో ఫిర్యాదు మేరకు గ్రామ పులిమేరలో అబ్దుల్ రహీం యొక్క మొక్కజొన్న పొలంలో ఏవో గుర్తుతెలియని చిన్నచిన్న ఎముకలు ఉన్నాయని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందింది. పాణ్యం సి ఐ మరియు గడివేముల ఎస్సై దర్యాప్తులో భాగంగా పొలం వద్దకు వెళ్లి అక్కడ క్షుణ్ణంగా పరిశీలించి అక్కడక్కడ ఉన్న కొన్ని ఎముకలను గుర్తించి రెవెన్యూ అధికారుల సమక్షంలో ఫోరెన్సిక్ మెడిసిన్ నంద్యాల వారికి పంపించగా సదరు మిస్సింగ్ కేసులో కనబడకుండా పోయిన గువ్వల రాజు యొక్క అస్థికలు అని తేలింది. ఈ గత నెల 23న గడివేముల మండలం కే బొల్లవరం గ్రామానికి చెందిన మేకల మహేంద్ర మరియు అతని స్నేహితుడు బిలకల గూడూరు గ్రామానికి చెందిన కొత్త లోకేష్ ఇద్దరు కలిసి గువ్వలరాజును మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని మద్యం సేవిస్తూ గతంలో వారికి ఉన్న అక్రమ సంబంధాల విషయం మాట్లాడుకుంటూ మాట పెరిగి క్షణికావేశంతో మహేంద్ర అక్కడే ఉన్న ఐరన్ రాడ్డుతో రాజును చంపాడని సిఐ చెప్పారు. శవాన్ని ఎవరు గుర్తుపట్టకూడదని గతనెల 24 ,26న రెండు రోజులు రాత్రిపూట వెళ్లి శవం పై యాసిడ్ పోసి ఎముకలను ఏరి అక్కడే ఉన్న రళ్లతో దంచి పొడిచేసి పెట్రోల్ పోసి కాల్చినప్పుడుదను దగ్గరలో ఉన్న కుందువాగులు వేశారని దర్యాప్తులో తెలిసిందని చెప్పారు. ముద్దాయిల నుండి నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు, 5 సెల్ ఫోన్లు, ఐరన్ రాడ్డు ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరగా పూర్తి చేసినందుకు జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా సీఐ కిరణ్ కుమార్ రెడ్డిని పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డిని , గడివేముల ఎస్ఐ నాగార్జున్ రెడ్డిని మరియు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చు

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్**



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి**
మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ సూచించారు. మూడవ శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాలలోని ఆత్మకూరు బస్టాండు వద్ద, ఎన్‌టిఆర్ షాదీఖాన ప్రక్కన ఉన్న ఫిల్టర్‌బెడ్ పంప్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్ఎండి. ఫరూక్ పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పరిసరాలను ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించేందుకు ప్రజలతో కలిసి ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే ముందుజాగ్రత్తలు తీసుకోవాలని ఎన్.ఎండి. ఫరూక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, ఎన్‌టి ఆర్ షాదీఖాన చైర్మన్ అక్బర్‌బాష, టిడిపి 6వ వార్డు ఇంచార్జి వెంకటసుబ్బయ్య, గోవిందనాయుడు, షబ్బతివేణు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకటదాసు, మున్సిపల్ ఎంఇ గుర్రప్ప, ఎఇలు, డిఇలు, మెప్మాసిబ్బంది, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే రెడ్ బుక్ రాజ్యాంగం

**- వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఐఏఎస్ అధికారులపై సైతం అక్రమ కేసులు పెట్టడమా?**

**- అక్రమఅరెస్టుల్లో అత్యుత్సాహం చూపుతున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు**

**- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**




**బనగానపల్లె, మే 17,ప్రభాతవార్తః**
రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా సంక్షేమ పథకాలు అందించడంలో వైఫల్యం చెందడంతోనే ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారోనని దృష్టి మరలించేందుకు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తు వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలతో పాటు ఎలాంటి సంబంధం లేని ఐఏఎస్ అధికారులపై సైతం అక్రమ కేసులు బనాయించడంఏమిటని అక్రమ అరెస్టుల్లో అత్యుత్సాహంచూపిన అధికారులందరు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు. శనివారం లిక్కర్‌స్కాం పేరుతో ఐఏఎస్ అధికారులు కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిలను ఎలాంటి సంబంధం అక్రమంగా అరెస్టు చేశారంటూ విలేఖరులతో ఆయన స్వగృహం నందు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ కేవలం సంక్షమ పథకాలను ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో నన్న భయంతోనే ఎలాంటి సంబంధం లేని అధికారులు వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తు చర్చించుకుంటున్నారన్నారు. లిక్కర్ స్కాంలో ఎలాంటి నిజం లేదని ఆయన అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఓ మాఫీయా తయారుచేసి మద్యం వ్యాపారం నిర్వహిస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అధీనంలోనే మద్యం షాపులు నిర్వహించడంతో పాటు ఒక్కొక్క షాపు నుండి నలుగురికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఇందులో అవినీతి జరగలేదని కేవలం చంద్రబాబును స్కిల్ కేసులో జైలుకు పంపారన్న ఉద్దేశ్యంతోనే అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పనిచేసిన రాజ్‌కేశిరెడ్డి,ఛాణిక్య, బాలాజీ గోవిందప్ప, సజ్జల బ్రేవరేజ్ అధికారులుగా పనిచేశారని ఎలాంటి సబంధం లేని జగన్‌మోహన్‌రెడ్డి ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్‌రెడ్డిని ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. వారి సంతకాలు గానీ, లావాదేవిలు జరిగినట్టు ఎక్కడా లేదని వెంటనే బెయిల్ మంజూరు చేస్తుందన్నారు. కేవలం ప్రభుతవ్వం అక్రమ కేసులతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తుందన్న విషయాన్ని ప్రతిఒక్కరు చర్చించుకుంటున్నారన్నారు. అక్రమ అరెస్టుల్లో అత్యుత్సాహం చూపిన అధికారులు భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో జగన్‌మోహనరెడ్డి అమలు సంక్షమ పథకాలు అమలు చేయడం లేదని నిరంతరం సంక్షేమ పథకాలు అందించిన జగన్ మోహన్‌రెడ్డిని పొగొట్టుకున్నామన్న ఆలోచనలు ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ప్రజాసంక్షేమం కోసం హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి సిద్ధం రాంమోహన్‌రెడ్డి, నియోజకవర్గం లీగల్‌సెల్ కన్వీనర్ అబ్దుల్ ఖైర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షాలకు కూలిన ఇళ్లు, చెట్లు,విద్యుత్ స్థంబాలు

**- కూలిన ఇళ్లకు పరిహారం ఇవ్వాలని వినతి**



**కోడుమూరు,మే 17, ప్రభాతవార్త ః**



గత రాత్రి భారీ వర్షానికి 33.6 ఎం.ఎంల వర్షపాతం నమోదైంది. దాదాపు మూడున్నర గంటల పాటు కురిసిన ఆకాల వర్షాలకు కోడుమూరు పట్టణంలో ఇళ్లు, చెట్లు,విద్యుత్ స్థంబాలు కూలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. స్థానిక ఎస్సీ కాలనీలో విద్యుత్ స్థంబం కూలడంతో పట్టణంలో రాత్రంగా కరెంట్ లేక ప్రజలు అల్లాడిపోయ్యారు. అలాగే సామాన్య ప్రజల పెంకుటిళ్లతో పాటు చెట్లు ఎక్కడికక్కడే కూలిపోయ్యాయి. పట్టణంలో 1వ వార్డుల్లో భారీ వర్షానికి బోయ బజారికి చెందిన పెంకిటిళ్లు కూలిడంతో ఆ కుటుంబానికి గూడుల్లేక పోయింది. ఆకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ శనివారం ఉదయం స్థానిక సిపిఐ పార్టీ నాయకులు వారితో కలసి స్థానిక డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులుకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో బాధిత కుటుంబం బోయ బజారి,సాలమ్మలతో సిపిఐ నాయకులు హమాలి రాజులు ఉన్నారు. పట్టణంలో పలుచోట్ల చెట్లు,విద్యుత్ స్థంబాలు కూలి పోవడంతో ఆ ప్రాంతాలల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అక్కడ యుద్ధప్రాతిపదికనగా పనులను చేపట్టాలని అధికారులను కోరారు. ఈదురుగాలులతో దాదావు మూడున్నర గంటల పాటు ఎడతెరపిల్లేకుండా వర్షం కురిసింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు గత రాత్రి కురిసిన భారీ వర్షం ఇదే తొలకరి వానల్లా అయ్యిందని అన్నదాత హర్షిస్తోంది. ప్రస్తుతం కురిసిన వాన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కూడా ఆయా గ్రామాల రైతులు తెలిపారు. ఈ వానతో తమ పొలాలను సాగులో తెచ్చుకోవడంతో పాటు మరో సారి వాన కురిస్తే తామంతా విత్తన సాగు చేసుకుంటామన్నారు. మొత్తం మీద రోజు రోజుకి పెరిగిన ఎండ వేడిమికి ప్రజలంతా ప్రతి రోజు భానుడి ప్రతాపానికి తల్లడిల్లిపోవడంతో పాటు ఉక్కపోతతో అల్లాడి పోయిన జనాలకు ప్రస్తుతం కురిసిన ఆకాల వర్షానికి వాతావర్ణం చల్లపడడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## జాతీయ రహదారిపై సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే లబ్బి**



**పాములపాడు (రూరల్), మే 17, ప్రభాతవార్తః**
కర్నూలు నుండి అమరావతికి 340సి జాతీయ రహదారిపై పాములపాడు కొత్తపల్లె మండలానికి కనెక్టివిటిగా ఉన్న చెలిమిల్ల రస్తా వద్ద జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆయన పాములపాడు చెలిమిల్ల రస్తా వద్ద జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. జాతీయ రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. తద్వారా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. పాములపాడు నుండి కొత్తపల్లె మండలానికి వెళ్లె ప్రధానరహదారి వద్ద సర్వీసులు రోడ్లు ఏర్పాటు చేయాలని పలుసార్లు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికి జాతీయ రహదారి అధికారులు స్పందించకపోవడం ఆయన అగ్రహం వ్యక్తపరిచారు. ఈవిషయాన్ని జాతీయ రహదారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెండు మండలాలకు సౌకర్యంగా సర్వీసు రోడ్డు ఏర్పాటు అయితే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటుందన్నారు. కొత్తపల్లి మండలంలో కొలనుభారతి, సంగమేశ్వరం పుణ్యక్షేత్రాలు ఉన్నాయని నిత్యం పర్యాటకులు, భక్తులు ఈరోడ్డులో వెళ్తుంటారని సర్వీసు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## రాజగోపురం కలశ ప్రతిష్ట మహా కుబాభిషేకం..

**పాణ్యం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నందు ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు కలశ ప్రతిష్ట మహా కుమాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి బుధవారం వరకు పూజ యాగశాల పూజలు విశేష పూజలు నిర్వహించబడతాయన్నారు బుధవారం ఉదయం 9 గంటలకు రాజగోపురం కలశ ప్రతిష్ట పుంబాభిషేకం నిర్వహించబడతా అన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఎమ్మెల్యే గౌరీ చరిత రెడ్డి గారిచే సన్మాన కార్యక్రమం నిర్వహించబడును అని అన్నారు